

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 29 మే 2025 పేజీలు 8





- • లక్ష ఎకరాలకు సాగునీటిని అందించడమే లక్ష్యం
- • సియం సొంత జిల్లాలో ప్రాజెక్టుపై అధికారుల దృష్టి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా నారాయణపేట జిల్లాలో చేపట్టిన కొడంగల్ - నారాయణపేట - మక్తల్ ఎత్తిపోతల పథకంపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కరువు ప్రాంతంగా ముద్రపడ్డ ఈ జిల్లాల్లో కరువు నేలను జలసవ్వడితో తడిపేందుకు సిఎం ప్రత్యేక చొరవ చూపడంతో ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. రూ॥ 610 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఈ పథకం కింద 3 నియోజకవర్గాలను కలిపి మొత్తం లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024 ఆగష్టు 9న టెండర్లు నిర్వహించారు. ఈ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజిలుగా పనులు విభజించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, కోడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీటితో పాటు పేట జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు 2 దశలు ఈ పథకం నిర్మాణం చేసేందుకు డిజైన్ చేశారు. తొలిత ఈ పథకం కింద ఉన్న చెరువుల నిల్వ సామార్థ్యాన్ని 0.9 టియంసిలతో ప్రతిపాదించారు. తాజాగా 4 టియంసిలతో పెంచారు. గత ఏడాది ఫిబ్రవరిలో సియం రేవంత్ రెడ్డి ఈ లిఫ్టు పనులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనల ప్రకారం భూత్పూర్ జలశయం నుంచి కాన్కుర్తి వరకు 3 చోట్ల నీటిని లిఫ్టు చేయాలని 2 దశలలో ఈ ప్రాజెక్టు చేపట్టెందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 1వ ప్యాకేజిని తొలి దశలో భూత్పూర్ జలాశయం నుంచి ఉట్కూర్ చెరువు దాక, 2వ ప్యాకేజిలో జాయమ్మ చెరువుకు అక్కడి నుండి కాన్కూర్తి చెరువుకు నీటిని పంపింగ్ చేసే పనులను చేర్చారు. ఈ క్రమంలో ఉట్కూరు, జాయమ్మ, కాన్కూర్తి చెరువుల ఆధుని కరణ నీటి నిల్వ ఉండేలా వీలుగా మొదటి దశ పనులకు రూ॥ 2945 కోట్లు వెచ్చించారు. రెండవ దశలో జాజపూర్, దౌల్తాబాద్, బొమ్మన్‌పాడ్, లక్ష్మీపూర్, ఎర్లపల్లి, హుస్నాబాద్, కొడంగల్ సామార్థ్యాన్ని పెంచారు. గ్రావిటీ కాల్వలు ఆయకట్టుకు నీటిని అందించే డిస్ట్రిబ్యూటరి కాల్వల నిర్మాణం చేపట్టనున్నారు. దీనికి గాను రూ॥ 1404.50 కోట్లు అవుతుందని అంచనా వేశారు. మొత్తం లక్షఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించనున్నారు. దీంతోపాటు పేటజిల్లాలో అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు తీరనున్నాయి. ఇందుకు అవసరమైన అప్రోచ్ ఛానళ్లు పంప్‌హౌస్, డెలివరీ మెయిన్స్, సిస్టర్న్లు నిర్మిస్తారు. దాంతో ఈ పథకం నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయడానికి వీలుగా పనుల్లో వేగం పెంచనున్నారు. దీని నిర్మాణ అంచనా రూ. 4.350 కోట్లుగా వేశారు. పథకంలో మొత్తం 36 కిలోమీటర్ల మేర ప్రెషర్ మెయిన్‌లు (టన్నెల్‌కు బదులుగా పైపులు) వాడాలని నిర్మయించారు. రాజీవ్‌భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా కట్టిన భూత్పూర్ జలాశయం నుంచి నీటిని తరలించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ పథకానికి 2024-25 బడ్జెట్‌లో రూ. 610 కోట్లను కేటాయించారు.

## ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- టార్పాలిన్ కవర్లు.. లారీల కొరత లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఉదయం శ్రీరంగాపూర్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. ఇప్పటివరకు ఇంకా వరి కోతలు ప్రారం భించని రైతులు వెంటనే కోతలు ప్రారంభించి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలిల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. ఒక్క శేరిపల్లి గ్రామానికి, ఒకేరోజు 10 లారీలు పెట్టడం జరిగిందని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి 15 రోజులు ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని,

మిగతా 2లో

### జడ్చర్ల - మహబూబ్‌నగర్ శివార్లో

## ఐఐఐటి కళాశాల ఏర్పాటు

- ఐఐఐటి కళాశాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్య మండలి
- మెరిట్ ఆధారంగా ఐఐఐటి కళాశాలలో విద్యార్థులకు ప్రవేశం
- సమావేశంలో ఎమ్మెల్యేలు యెన్నం, ఫర్నిక



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఈ రోజు గొప్ప సుదినం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు ఐఐఐటి మంజూరు చేస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ పర్నికా రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో ఉన్న ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయం కావాలని మన ఉమ్మడి జిల్లా తల్లిదండ్రులు ఆశించేవారని, ఉన్నత విద్య కోసం వివిధ ప్రాంతాలకు తమ పిల్లలను పంపించేవారని ఆయన చెప్పారు. ఈ 75 సంవత్సరాల కాలంలో ఎందరో అధికారంలో ఉన్నారు. కానీ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మన మహబూబ్ నగర్ కు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి కళాశాల రావడం జరిగింది అని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తాం అని, ఎన్నికల సందర్భంగా ఇల్లు ఇల్లు తిరిగి హామీ ఇచ్చామని, మా మాటలు నమ్మి ప్రజలు ఓటు వేశారని,

మిగతా 2లో

### కేంద్రం పథకాలపై

## ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా అధికారులకు ఎంపీ డీ.కే అరుణ దిశానిర్దేశం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూర్చాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్ పర్సన్ డీ.కే. అరుణ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా అభివృద్ధి,సమన్వయ మరియు పర్య వేక్షణ కమిటీ (దిశ) రెండవ సమావేశానికి పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి సమావేశంలో సమీక్షించారు. మొత్తం 46 ప్రభుత్వ శాఖల పరిధిలో కేంద్ర ,రాష్ట్ర నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎంపీ డీకే అరుణ జిల్లా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటు పాట్లు ఉంటే సరి చేసుకుని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కాగా సమావేశంలో

మిగతా 2లో

## ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్‌లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఐఐఐటి కళాశాల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 5000 కోట్లతో నారాయణ పేట ఎత్తిపోతల పథకానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు అని ఆయన చెప్పారు. విద్యాపరంగా ఈరోజు బాసర ఐఐఐటిలో 9వేల మంది విద్యార్థులు అక్కడ చదువుతున్నారని, ఇప్పుడు మన మహబూబ్ నగర్‌కు ఐఐఐటి కళాశాల మంజూరు కావడంతో ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు మేలు జరుగుతుంది అని ఆయన చెప్పారు. జడ్చర్ల – మహబూబ్ నగర్ నియోజకవర్గాల మధ్య ఐఐఐటి కళాశాల నిర్మాణం చేస్తున్నామని, ఉమ్మడి జిల్లా 14 నియోజకవర్గాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మెరిట్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, హైవేస్, రింగ్ రోడ్డు మరే ఇతర అభివృద్ధి పనుల విషయంలో అయినా ముఖ్యమంత్రి ని కలిసి విజ్ఞప్తి చేసినా ఆయన కాదనకుండా అనుమతి ఇస్తున్నారని చెప్పారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సహకారం కూడా ఉందని ఆయన చెప్పారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్నికా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు మేలు జరుగుతుంది అని అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి కృషి వల్లనే ఐఐఐటి కళాశాల ఇంత త్వరితగతిన మంజూరు జరిగింది అని అన్నారు. 14 నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులకు మేలు జరుగుతుంది అని అన్నారు. త్వరలో జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలుపుతాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజె బెనహర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## డి కె అరుణ సహకారంతో యం.పి నిధుల ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు

### - యంపి డి కె అరుణ, స్థలదాత కుచ్చుర్ భీమిరెడ్డి కు కృతజ్ఞతలు తెల్పిన మిడ్జిల్ గ్రామ ప్రజలు

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కె అరుణ సహకారంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుని అందించాలని పిల్టర్ వాటర్ ప్లాంట్ ను మంజూరు



చేయడం జరిగింది. మిడ్జిల్ గ్రామ ప్రజలు అరుణకి కృతజ్ఞతలు తెలుపుతూ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ,సింగల్ విండో చైర్మన్ కుచ్చూర్ శ్రీనివాస్ రెడ్డి, స్థలదాత కుచ్చుర్ భీమిరెడ్డి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, రాధిక వెంకటరెడ్డి, శారద వెంకటయ్య, పద్మ మల్లయ్య, పల్లె తిరుపతి, ఎన్ రాజేశ్వర్ , బాల్ రెడ్డి, నరేష్ నాయక్ , సాదు వెంకటేశ్వర్ రెడ్డి, గంజి కృష్ణ, వై శ్రీనివాస్ ,గంజి శేఖర్, మేడిపల్లి బాల్రెడ్డి ,కరుణాకర్ రెడ్డి, వెలుగొండ కిష్టారెడ్డి , కమ్మరి ఆచారి, ఎడ్ల శంకర్,కావాలి నరేందర్ ,మావిళ్ళ వెంకటయ్య వట్టెం బుచ్చయ్య, గుళ్ళ శ్రీశైలం ,లాలు, శ్రీశైలం ,రాఘవేందర్, భాస్కర్ గౌడ్, పట్నం జంగయ్య ,వడ్డే నవీన్, ఉప్పరి రామకృష్ణ,కుమ్మరి బుచ్చయ్య, కుమ్మరి రాములు, జూలపల్లి రమేష్ ,మల్లేష్, నిర్ద వెల్లి అంజయ్య, శివయ్య మిడ్జిల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ సమీక్ష సమావేశం

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఆర్డిఓ నవీన్ కుమార్ బుధవారం రోజు దేవరకద్ర, కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల ఎమ్మార్వోలతో కోయిల్ సాగర్ ఎడమ కాలువ లో భూములు కోల్పోయిన వారి వివరాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎడమ కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఎంతమందికి పరిహారం అందింది, ఎంతమందికి అందలేదు , లాంటి వివరాలతో పాటు కాల్వ పనులు ఎంతవరకు కొనసాగాయి , ఇంకా ఎక్కడెక్కడ కాలువ తీయాల్సి ఉందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర తాసిల్దార్ కృష్ణయ్య, కౌకుంట్ల తాహసిల్దార్ సుందర్ రాజు, చిన్నచింతకుంట తాసిల్దార్ ఎల్లయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# జడ్చర్లకు మహర్దశ

**- జడ్చర్ల- మహబూబ్ నగర్ శివారులో మంజూరైన ట్రిపుల్ ఐటీ - ఐఐఐటితో మారనున్న జడ్చర్ల రూపురేఖలు**

**- చిట్టబోయిన పల్లి సమీపంలో ఏర్పాటు కానున్న ట్రిపుల్ ఐటీ - సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండలం లోని చిట్ట బోయిన పల్లి సమీపంలో మహబూబ్ నగర్– జడ్చర్ల శివారు లో కొత్త ట్రిపుల్ ఐటీ నీ మంజూరు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాకు మంజూరైన ఈ ఐఐఐటితో జడ్చర్ల రూపురేఖలు మార నున్నాయని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో జడ్చర్ల ముందుండగా నూతనంగా మంజూరైన ఐఐఐటి ద్వారా ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందనుందని తెలిపారు. దీనికి సంబంధించిన జివో నంబర్ 24 ను ప్రభుత్వం బుధవారం విడుదల చేసిందన్నారు. జిల్లాకు మంజూరైన ఐఐఐటి కి జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లి సర్వే నంబర్ 1/1 లో 21.26 ఎకరాలు, మహబూబ్ నగర్ మండలం ఎదిర శివారు సర్వే నంబర్ 423/1,423/18,425/1 లో 20.06 ఎకరాలు కేటాయించడం జరిగిం దని తెలిపారు. ప్రస్తుతం ట్రిపుల్ ఐటీ కి కేటాయించిన భూమి 44వ నెంబరు జాతీయరహదారికి సమీపంలో ఉండటంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందే అస్కారం కలుగుతుందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.ఐఐఐటి జడ్చర్ల, మహబూబ్ నగర్ శివార్లలో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే గా తాను చేసిన ప్రయత్నానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి కూడా సహకరించారని చెప్పారు. వారి సహకారం తో సీఎం రేవంత్ రెడ్డి జడ్చర్ల కు ట్రిపుల్ ఐటీ ఇచ్చారని వివరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో దక్షిణ తెలంగాణా ప్రాంతానికి ప్రాధాన్యత లేకపోగా సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి లో భాగంగా జడ్చర్ల కు ట్రిపుల్ ఐటీ కేటాయించారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూధన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాల, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఏదో ఒకటి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం వాటిని ఒక ప్రాంతానికే పరిమితం చేసిందని అనిరుధ్ రెడ్డి విమర్శించారు.

## ప్రజలకు అవగాహన కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

మొదటగా జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి 2020 – 21 నుంచి 2024 – 2025 వరకు కేంద్రం నుంచి జిల్లాకు మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్.ఎఫ్. సీ నిధుల వివరాలను వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ వైద్య శాఖ నివేదిక లో భాగంగా జిల్లాకు విధించిన ఏ ఎన్ సీ, ఇమ్యూనైజేషన్, ఫ్యామిలీ ప్లానింగ్ స్టేరిలైజేషన్, ప్రసవాల టార్గెట్లు, అచివ్ మెంట్ల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డీ కే అరుణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ చూపుతోందని, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ఆశా, ఏ ఎన్ ఎం లు, మహిళా సంఘాల సభ్యులు మహిళలకు అవగాహన కల్పించి స్క్రీనింగ్ చేసుకునేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ జిల్లాలో పీఎం కిసాన్ యోజన పథకం కింద అర్హత కల్గిన 74,495 మంది రైతు కుటుంబాలకు 324.6074 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. భారత ప్రభుత్వం ద్వారా 2024 – 25 కు జిల్లా రైతులకు రూ.138.92 లక్షల సబ్సిడీ తో 1424056 బస్తాల ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్ అమలు గురించి అధికారి శ్రీధర్ తెలియజేశారు. ప్రస్తుతం భూ భారతి అమలు చేయడం జరుగుతోందని, ల్యాండ్ రికార్డ్స్ పరంగా మరింత పారదర్శకత ఉండబోతుందన్నారు. ఇక డీ అర్ డీ ఏ మొగులప్ప మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి వివరిస్తూ.. జిల్లాలో మొత్తం 1.10 లక్షల జాబ్ కార్డులు జారీ చేయడం జరిగిందని, అందుకు గాను 2.01 లక్షల మంది కూలీల సంఖ్య ఉందని, 2025– 26 లేబర్ బడ్జెట్ 12.24 లక్షల పని దినాలు ఉండగా, ఈ నెల 22 వరకు 5.15 లక్షల పని దినాలు కల్పించినట్లు వివరించారు. 2025 –26 ఈ నెల 22 వరకు అయిన ఖర్చు రూ.13.38 కోట్లు కాగా కూలీల వేతనాలు రూ.12.43 కోట్లు గత ఏప్రిల్ 14 వరకు అందజేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ప్రతీ గ్రామంలో మరుగు దొడ్ల ను నిర్మించాలని, స్థలం లేని వారికి కమ్యూనిటీ మరుగు దొడ్లు నిర్మించి ఇవ్వాలని ఎంపీ అరుణ సూచించారు. నారాయణ పేటను ఓ డీ ఎఫ్ జిల్లాగా మార్చాలన్నారు.ఆస్పిరేషన్ బ్లాక్ నర్వ మండలంలో ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక రంగాలకు సంబంధించిన ఐదు అంశాలలో కీలక పనితీరు సూచికల పనితీరు ఆధారంగా నీతి ఆయోగ్ డిసెంబర్ త్రైమాసిక డెల్టా ర్యాంకింగ్‌ను విడుదల చేసిందనీ, పనితీరు ఆధారంగా నర్వ జాతీయ స్థాయిలో 3వ ర్యాంకును సాధించిందని, దాని కోసం నర్వ బ్లాక్‌లోని కీలక పనితీరు సూచికలను మెరుగుపరచడానికి నీతి ఆయోగ్ 1.5 కోట్ల రూపాయల అవార్డును మంజూరు చేసిందని అధికారి బాలాజీ వివరించారు. ఆ నిధులతో నర్వ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు మరియు కేజీబీవీలకు సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్‌కు ప్రాజెక్ట్ ప్రతిపాదనను సమర్పించడం జరిగిందని సమావేశంలో తెలిపగా.. ఉపాధి హామీ పథకం లోనూ అంగన్ వాడీ, పాఠశాలల్లో మరుగు దొడ్ల ను నిర్మింప చేయాలని ఎంపీ సూచించారు. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమంలో భాగంగా సెర్ప్ గురించి డీపీఎం జయన్న మాట్లాడుతూ జిల్లాలో 26825 వృద్ధాప్య, 30,700 వితంతువు, 10075 దివ్యాంగుల, 2593 చేనేత, 913 కల్లు గీత, 1177 బీడీ కార్మికుల, 3198 ఒంటరి మహిళల, 165 ఫైలేరియా, 49 డయాలసిస్ పింఛన్లగాను ప్రతి నెలా మొత్తం రూ.18.96 కోట్ల పింఛన్లు అందజేయడం జరుగుతో%దన్నారు. అలాగే జిల్లాలో ఒక జిల్లా మహిళా సమాఖ్య, 11 మండల మహిళా సమాఖ్యలు, 353 గ్రామ సంఘాలు, 8146 స్వయం సహాయక సంఘాలు, 90725 స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని వివరించారు. పీ ఎం జి ఎస్ వై పథకంలో 11 పనులకు రూ. 40.72 కోట్లు మంజూరు కాగా 8 పనులకుగాను 25.78 కోట్లు ఖర్చు అయ్యాయని, 39.64 కిలో మీటర్ల బీటీ రోడ్లు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 3 పనులు ప్రగతిలో ఉన్నాయని పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్ తెలిపారు. నారాయణపేట నియోజక వర్గంలోని ధన్వాడ మండలంలోనీ తండాలలో బీటీ రోడ్లు నిర్మించ లేదని, వాటికి ప్రతిపాదనలు తయారు చేసి తనకు పంపించాలని ఎంపీ సూచించారు. అలాగే గ్రామాల్లో వేసిన చోటే సీసీ రోడ్లు వేయకుండా ఎక్కడ అవసరమో అక్కడే వేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 500 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు%శీ%డగా 52,667 మంది విద్యార్థులకు గాను మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందనీ డీ ఈ వో గోవింద రాజులు తెలిపారు. అలాగే సమగ్ర శిక్షా అభియాన్ ఎన్ రోల్ మెంట్ పెంచడం బాలికల డ్రాఫ్ అవుట్ రేట్ ను తగ్గించడం లక్ష్యంగా జిల్లాలో 11 కేజీబీవిలని ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో 3,453 బాలికలు చదువు కుంటున్నారని, 8 కేజీబీవి లలో ఇంటర్ మీడియట్ తరగతులను కొనసాగిస్తున్నట్లు డీఈఓ చెప్పారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం నిధులతో కొనసాగుతోందని ఆయన తెలిపారు. వీటితో పాటు జిల్లాలో మొదటి దశలో 12 పాఠశాలలు పీఎం శ్రీ కింద ఎంపిక అయ్యాయని, రెండో దశలో 7 పాఠశాలలు ఎంపిక అయ్యాయని, మూడో విడతలో మరో 20 పాఠశాలల ప్రతిపాదనలు పంపించడం జరిగిందని డీఈఓ తెలపగా, స్పందించిన ఎంపీ రెండో దశలో పాఠశాలల సంఖ్య ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలలో ఏఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ఆయా పాఠశాలలపై చేసిన డాక్యుమెంటరీని తనకు పంపించాలని ఎంపీ డీ కే అరుణ డీఈఓను ఆదేశించారు. ఈ వేసవిలో జిల్లాలో విద్యార్థులకు 50 సమ్మర్ క్యాంప్ లు కూడా నిర్వహించినట్లు డీఈఓ చెప్పారు. జిల్లాలోని మక్తల్ లో రాత్రి పూట ఇసుక అక్రమ రవాణా పై ఎంపీ అరుణ గనుల శాఖ అధికారి పై అసహనం వ్యక్తం చేశారు. అలాగే మక్తల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ పై హెూటల్, టాయిలెట్ బ్లాక్, ఇతర దుకాణాల నిర్మాణానికి ప్రతిపాదించడం పై ఎంపీ మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న చెరువు కట్ట పై ఎవరైనా దుకాణాలు, హెూటల్ లు నిర్మిస్తారా ? అసలు ఎలా అనుమతి ఇస్తారని కమిషనర్ ను ఆమె నిలదీశారు. అక్కడ చిన్న పార్కు, లేదా గ్రీనరీ నీ ఏర్పాటు చేయాలని అలా కాకుండా వ్యాపార సముదాయాలను నిర్మించడం సబబు కాదన్నారు. మక్తల్ పట్టణంలో మరుగుదొడ్లు నిర్మించేందుకు ఖాళీ స్థలాలు లేవా అని ప్రశ్నించారు. అసలు చెరువే రోడ్డుకు అనుకుని ఉందని, భారత్ మాల వస్తే రోడ్డు చెరువు పక్కనే అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు ఒకవేళ ప్రతిపాదించినా.. అది సాధ్యం కాదని అధికారులు నిర్మొహమాటంగా చెప్పాలని ఆమె తెలిపారు. జిల్లాలో వేరు శెనగ దిగుబడిని పెంచేలా అధికారులు రైతులను ప్రోత్సహించాలని, నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలని ఎంపీ సూచించారు. ఇంకా సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్, మిషన్ భగీరథ, జిల్లా పౌర సరఫరాల శాఖ, జీ ఎం డి ఐ సి, నాబార్డు, పశుసంవర్ధక శాఖ, భూగర్భ జలవనరుల శాఖ, జిల్లా మార్కెటింగ్ శాఖ, చీఫ్ ప్లానింగ్, హార్టికల్చర్, నీటిపారుదల శాఖ, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, డిస్టిక్ సర్వే ల్యాండ్, పోస్టల్, జిల్లా పరిషత్, అడిట్ ఎడ్యుకేషన్, ఎల్ డి ఎం, డీఎఫ్ఓ, డి వై ఎస్ ఓ, చేనేత జౌళి శాఖ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్, మెప్మా, మత్స్యశాఖ, గ్రిడ్, ట్రైబల్ వెల్ఫేర్, వైద్య విధాన పరిషత్, జిల్లా ఆస్పత్రి – ప్రిన్సిపల్ మెడికల్ కాలేజ్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ల నివేదికపై ఎంపీ డీ కే అరుణ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, డీ. ఎఫ్.వో అరవింద్, ఆర్డీఓ రామచంద్రనాయక్, జెడ్పీ సీఈవో శైలేష్ కుమార్, దిశ కమిటీ సభ్యులు లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, పాండు నాయక్, కిరణ్, పడాకుల శ్రీనివాసులు, బలరాం రెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు సహాయం చెయ్యడమే సేవా బృందం లక్ష్యం

### - స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదలకు సహాయం చెయ్యడమే సేవా బృందం లక్ష్యమని స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో పాత బట్టల సేకరణ కార్యక్రమం నిర్వహించారు, కల్వకుర్తి లోని రిటైర్డ్ ప్రిన్సిపాల్ గోవిందు సుధాకర్ తన ఇంట్లో ఉన్న 3బ్యాగుల బట్టలను సేవా బృందం సభ్యులకు కాలేజి ఆవరణంలో అందజేశారు. ఆ పాత బట్టలను పట్టణంలో నివసిస్తున్న పేద ప్రజలకి సేవా బృందం సభ్యులు పంచిపెట్టారు, పాతభట్టలు అనౌసరంగా పారేయ్యకుండా మాకు ఇస్తే వాటిని అవసరమైన పేదలకు పంచి వారిని సంతోషంగా చేస్తాము అని సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ తెలిపారు, కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు తలసాని గౌతమ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో తన అనుచరులు గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, ప్రతి గర్భిణీ స్త్రీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, దేవయ్య, మాజీ కో ఆప్షన్ రుక్మొద్దీన్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,జంపుల కృష్ణయ్య, నరసింహ, పేర కృష్ణయ్య, పరశురాములు, శ్రీకాంత్, జగదీష్, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి టీచర్,ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## 50 శాతం సబ్సిడీతో అందుబాటులో జిలుగ విత్తనాలు

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో ఆగ్రో రైతు సేవ కేంద్రం మరియు %ఖాజా% కేంద్రాలలో 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కోత్ర రమేష్ తెలిపారు .ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జీలుగా విత్తనాలు ఉపయోగించడం వల్ల నేల సారాన్ని మెరుగుపరచడంతో పాటు ,నీటి నిల్వ సామర్థ్యం మరియు సేంద్రియ పదార్థాలు శాతాన్ని పెంచుతుంది అని పేర్కొన్నారు.మొత్తం 40 క్వింటాల జిలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 30 కిలోల బస్తా యొక్క పూర్తి ధర 4275 రూపాయలు కాక ,50 శాతం అనగా రైతు యొక్క వాటా 2137.5 చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు.కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు ,పట్టాదారు పాసుబుక్కుతో మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి అనుమతి పత్రాలు పొంది రైతు ఆగ్రో సేవా కేంద్రం లేదా %ఖాజా% కేంద్రాలలో కొనుగోలు చేయాలని కోరారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే



**కోయిల్ కొండ మేజర్ న్యూస్ :** మండలం వింజమూరు గ్రామానికి చెందిన కొండప్ప గత కొద్ది నెలల క్రితం ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చేదండం జరిగింది.చికిత్స నిమిత్తం 30 వేల రూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి అందించి, కొండప్ప కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి

**అమరచింత, మేజర్ న్యూస్:** ఉమ్మడి రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు యొక్క 102 వ జయంతి వేడుకలను అమరచింతలో టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అమరచింత మున్సిపాలిటీ లోని పాత బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి పార్టీ అధ్యక్షుడు మోదీ మనోహర్రాజు, ఉపాధ్యక్షుడు నజీర్, గోపి యాదవ్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోడీ మనోహర్ రాజు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రానికి ప్రజా సంక్షేమ పథకాల అమలు చేసి అభివృద్ధి చేసిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని కొనియాడారు. టిఎన్టియుసి హమాలి యూనియన్ అధ్యక్షుడు రాము, కార్యదర్శి నాగరాజు, రామకృష్ణ, కొత్త బాయి కురుమన్న, ఎద్దుల శీను, రఘు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అధికారులతో సమీక్ష

### - లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్ కార్పొరేషన్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో రాజీ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, పథకల లబ్ది దారుల వివరాల పై జిల్లా కలెక్టర్ బుధవారంసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్,మాట్లాడుతూ %ొా% రాజీవ్ యువ వికాసం స్కీమ్ ద్వారా దశలవారీగా లబ్ది చేకూరేలా ప్రణాళిక రూపొందించి, జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఏర్పాట్లను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు . స్వయం ఉపాధి యూనిట్ల ప్రారంత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. యూనిట్లన్నీ గ్రౌండింగ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుంటూ, స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో లబ్ధిదారుల యూనిట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాపై మండలాల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, అధికారులు ప్రణాళికబద్ధంగా పనిచేసే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు లబ్ధిదారులు మండలంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించే లా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## జూన్ 3 నుండి ప్రారంభం కానున్న రెండవ విడుద భూభారతి రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జూన్ 3 నుంచి ప్రారంభం కానున్న రెండవ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు, డి.టి లు, ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జూన్ ,3 నుండి 20 వరకు రెండవ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యూ సదస్సులో చేయాల్సిన పనుల పై కలెక్టర్ వివరించారు. జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో గ్రామం గాని రెండు రోజులు ఒక గ్రామాన్ని సందర్శించి ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. భూ భారతి పై ప్రజలకు అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరించాలని సూచించారు. సదస్సుకు ఖాస్ర, చేసాల, ఆర్. ఓ.ఆర్ , ఇతర భూ రికార్డులు వెంట తీసుకువెళ్లాలనీ సూచించారు. పార్ట్ బి కేసులు, ఆర్.ఎస్.ఆర్ కేసులు తప్పకుండా పరిశీలించాలని సూచించారు. సక్సెసేషన్, పెండింగ్ మ్యుటేషన్ వంటి కేసులు సాధ్యమైతే అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న కేసులు పరిష్కారం కావాలని సూచించారు. భూ భారతి చట్టం అమలు పైన కానీ షెడ్యూల్ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్లు, డి టి లు, ఆర్.ఐ. లు తదితరులు పాల్గొన్నారు.


## పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

### - ప్రభుత్వ పథకాల అమలులో వార్డు అధికారులదె కీలక పాత్ర - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో పట్టణం పరిశుభ్రతగా ఉంచేలా వార్డ్ అధికారులు వార్డ్‌లలో పారిశుధ్య నిర్వహణ సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డు అధికారులకు ఏర్పాటు చేసిన దిశానిర్దేశం కార్యక్రమ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ వార్డు అధికారులు ప్రభుత్వ పథకాల అమలులో వారి వార్డులలో వారిదే కీలక పాత్ర అని ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డులు వంటివి వార్డులలో వార్డు అధికారులే పరిశీలించాలని. ప్రతి రోజు ఉదయమే మీ వార్డు కు చేరుకుని చెత్త సేకరించడానికి సిబ్బంది వస్తున్నారో లేదో గుర్తించాలని, తడి, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా, ప్రజలు చెత్తను వేరు చేసి ఇస్తున్నారా లేదా పది ఇండ్ల లోని వారికి అడిగి తెలుసుకుని వారి వివరాలు రాసుకోవాలని. చెత్త సేకరించే వారు రానట్లయితే పై అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఖాళీ స్థలం లో చెత్త ఉంటే ఆ స్థలం వారి వివరాలు పక్కా ఇంటి వారి ద్వారా తెలుసుకుని ఆ స్థలాన్ని శుభ్రం చేసుకుని, బౌండరీలు నిర్మించుకోవాలని లేదా పెనాల్టీ కట్టాల్సి వస్తుందని వారికి తెలియజేయాలని. కాలువలను ఎప్పుడూ శుభ్రం చేస్తున్నది, ఎంత మంది కాలువలు శుభ్రం చేయడానికి వస్తున్నారు వంటివి పరిశీలించాలని. ఎవరైనా సిబ్బంది రాకుంటే జవాన్ కు తెలియజేయాలని లేదా పై అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. వార్డులలో త్రాగునీరు ఎన్ని రోజులకు, ఎప్పుడెప్పుడు వస్తుందో లైన్ మెన్ ద్వారా తెలుసుకోవాలని, ఒక పది ఇండ్లలోని వారిని త్రాగునీరు గురించి అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇప్పుడు వచ్చే వర్ష కాలంలో కాలువలో మురికి అలాగే ఉండకుండా తీసేలా చర్యలు తీసుకోవాలని, వార్డులలో దోమల నివారించేందుకు ఫాగింగ్ మిషన్ లను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఎవరైనా నిర్మాణాలు చేస్తునట్లయితే వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. వార్డులలో ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టుకుంటున్నట్లయితే వారికి ముందు వైపు కొంత భాగం వదిలి కట్టుకోవాలని తెలుపాలని. అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు ఇంటి చుట్టూ తిరిగేలా, అంబులెన్సు సిబ్బంది మనుషులను అంబులెన్స్ లో తరలించేందుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆ విధంగా నిర్మాణాలు చేపట్టాలని అవగాహన కలిగించాలని కలెక్టర్ వార్డు అధికారులకు సూచించారు. ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వంటివి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు వార్డులలో మున్సిపల్ పార్కులు వుంటే వాటిని అప్పుడప్పుడు తనిఖీ చేయాలని, పార్క్ పచ్చగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పార్కును ఎవరు ఆక్రమించిన వార్డు అధికారులు పై అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. వార్డు లలో ఎంత మందికి త్రాగునీరు నల్ల కనెక్షన్ లేదో తెలుసుకోవాలని. ప్రతి వార్డు అధికారులకు వారి వార్డులో ఒక ఆఫీస్ వార్డు అధికారి కార్యాలయం వార్డు నంబర్ ఉండే బోర్డును ఏర్పాటు చేసి అందులో ఒక టేబుల్, కుర్చీలు, రిజిస్టర్లు, ఇతర సామాన్లు పెట్టుకొనుటకు బీరువా ఏర్పాటు చేయాలని కమిషనర్లకు తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా వచ్చిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను అందరూ అధికారులు వంద శాతం అమలుచేయాలని కలెక్టర్ అన్నారు. ఫ్రైడే డ్రై డే వంటి కార్యక్రమాలను నిర్వహించాలని. వార్డు అధికారి వారి వార్డు కు వెళితే వార్డు లోని ప్రజలు వార్డు అధికారి అని గుర్తుపట్టాలని ఆ విధంగా ప్రతి రోజు పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర పాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జడ్చర్ల, మున్సిపల్ కమిషనర్ భూత్పూర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్యన నిల్వ ఉన్న మురుకునీటిని.స్పందించి తొలగించిన మున్సిపాలిటీ అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని కోయిల్ సాగర్ రోడ్డులో వసవికలిని. ఏరియాలో ప్లాట్ నెంబర్.18.పక్కన. ఇళ్ల మధ్యలో మురుకునీరు పేరుకుపోయి. ఇబ్బందులు పడుతున్న మూర్కునీటిపక్కల ఉన్నటువంటి ఇల్లా ప్రజలు. మున్సిపాలిటీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీ. కమిషనర్ లక్ష్మారెడ్డి .మరియు మేనేజర్ సీతా నాయకులు. వెంటనే స్పందించి. వారి మున్సిపాలిటీ సిబ్బందిలో పంపించి జెసిబి సహాయంతో మురుక్కునీటిని కాలువ ద్వారా బయటికి పంపించడం జరిగిందని వారు తెలియజేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని అధికారులు అన్నారు.

## పౌర హక్కుల దినోత్సవాన్ని జరపాలి

### - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశరాములు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 30వ తారీఖున నిర్వహించాల్సిన పౌరహక్కుల దినోత్సవం ఎక్కడ కూడా జరపడం లేదని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు అన్నారు బుధవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంకా కుల వివక్షత అంటరానితనం కొనసాగుతున్నదని అన్నారు దళితులపైన దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దళితులకు వారి హక్కుల అవగాహన కోసం నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు దళితులు ప్రభుత్వ కార్యాలయాలకు పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సరైన న్యాయం ఇంకా జరగడంలేదని కొంతమంది ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం దీనిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు సహాయ కార్యదర్శి బత్తిని రాజు ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ కృష్ణయ్య మల్లేష్ హనుమంతు రామకృష్ణ పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**వెల్దండ. మేజర్ న్యూస్.** గర్భిణీ స్త్రీలు బలవర్ధకమైన పోషక ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడతాడని కోట్ర మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను మాజీ ఎంపీటీసీ నీరటి రాములు, గ్రామస్తులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ గర్భిణీ స్త్రీల పోషకాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యమే ఉండడమే కాకుండా తల్లి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో ఉప్పల వెంకటేష్ తనట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు భూపతి రావు, కరుణాకర్ రావు, కవటి దశరథం, బాదేపల్లి అశోక్, అంగడి వాడి టీచర్లు వరూధిని, ఊర్మిళ, అలివేలు, ఆశా వర్కర్ మంగమ్మ,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు

## మధురమైనది మరపురానిది స్నేహబంధం.

### ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1994..1995.విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం నాడు.శ్రీనివాస్ గార్డెన్ .ఫంక్షన్ హాల్.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 30.సంవత్సరాల తర్వాత కలుసుకొని స్టేజిపై అలాంటి మధురమైన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 5.గంటల వరకు అందరూ ఆహ్లాదకరంగా గడిపారు. మొదటగా ఉపాధ్యాయులకు పూలతో గణ స్వాగతం పలికారు. ఆనాడు ఉపాధ్యాయులు విద్యార్థుల నేర్పిన ఉపాధ్యాయులు రిటైర్మెంట్. పీవీ నరసింహులు గౌడ్. రామాచారి. మాధవరెడ్డి. మధుసూదన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.ఇలా గురువులకు ఘనంగా శాలువాలు కప్పి సత్కరించారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువు ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని స్టేజి పైన ప్రసంగించారు. పలనాటి చిన్ననాటి స్నేహితులతో కలుసుకొని వారి మధురమైన తీపి గుర్తులు నెమరు వేసుకుంటూ ఘనంగా సంతోషం తో పూర్వ విద్యార్థుల సమ్మేళనం. జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో. కండక్టర్ నరసింహులు .రఘువీర్ వర్మ. విక్రం సింహారెడ్డి. వెంకట్ రాములు .ఎంబిఎల్ రఘు. హెూటల్ రాము. శేఖర్. మధుసూదన్ .శ్రీనివాసులు. ఇలా పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నా

# పాలమూరు అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - సీనియర్ సిటిజన్స్ ఫోరం సమావేశ మందిరానికి భూమి పూజ



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలి అని సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ పట్టణం లోని , మెట్టుగడ్డలో 10 లక్షల రూపాయల జనరల్ ఫండ్ నిధులతో నిర్మించనున్న సీనియర్ సిటిజన్స్ ఫోరం సమావేశ మందిరం భవనానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్టమైన ప్రణాళిక లతో విజన్ 2047 ను అమలు చేస్తున్నారని, వారి అడుగుజాడల్లో నడుస్తూ మన మహబూబ్ నగర్ ను కూడా తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. 2047 వరకు మన మహబూబ్ నగర్ ఎలా ఉండాలి ఏఏ అభివృద్ధి పనులు చేయాలి అని ఓ నిర్దిష్టమైన ప్రణాళిక లతోటి ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మన మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకున్నామని, ఐఐఐటి కళాశాల మహబూబ్‌నగర్‌కు తెచ్చుకున్నామని, పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలను కూడా తెచ్చుకుని మహబూబ్‌నగర్ గౌరవాన్ని పెంచుకున్నామని ఆయన తెలిపారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే అన్ని రకాల విశ్వవిద్యాలయాలు, రోడ్లు, వైద్యం, డ్రైనేజీ లతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే సాధ్యం అని అన్నారు. దీర్ఘకాలిక లక్ష్యం తోటి మన మహబూబ్ నగర్ ను కార్పొరేషన్ గా మార్చుకొని మన గౌరవం పెంచుకున్నామని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్బన్ డెవలప్మెంట్ ద్వారా ఇచ్చే నిధులను ఎక్కువ తెచ్చుకొని మన మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చు అని ఆయన అన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తాగునీటి కోసం 220.94 కోట్ల రూపాయలు మన మహబూబ్ నగర్ కార్పొరేషన్ కు మంజూరు అయ్యాయి అని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్, బూత్పూర్, జడ్చర్ల ఒక క్లస్టర్ గా 736 కోట్ల రూపాయల తో ప్రాజెక్టు తయారు చేశామని తెలిపారు. ఆక్స్ ఫర్డ్ లాంటి నగరం ఒకటి ఉందని అక్కడ నెలకొల్పిన విద్యా సంస్థల ద్వారానే ప్రపంచానికి తెలిసింది అని, అలాగే ఎన్నో వేల సంవత్సరాలైనా నలందా ఖ్యాతి తరిగిపోలేదని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ బస్ స్టేషన్ ను ఇంటర్ స్టేట్ టెర్మినల్ గా చేసుకోవడానికి ముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అలాగే మన మహబూబ్ నగర్ కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి రోగులు వైద్యం చేయించుకుంటున్నారని , మన మహబూబ్ నగర్ లో ఉన్న మెడికల్ సదుపాయాలు కూడా మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాని ఆయన చెప్పారు. గతంలో మన మహబూబ్ నగర్ 140 మున్సిపాలిటీ లలో ఒకటిగా ఉండేదని, ఇప్పుడు అదే మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా 16 కార్పొరేషన్ లలో ఒకటిగా అభివృద్ధి చెందిందని, మహబూబ్ నగర్ అభివృద్ధికి విజన్ 2047 మాస్టర్ ప్లాన్ తయారు చేసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. మీ అనుభవం వెలకట్టలేనిదని, మీ ఆలోచనల తోటి, మీ అనుభవం తోటి మహబూబ్ నగర్ అభివృద్ధి చేసుకుందాం అని, ప్రజా బలం తోపాటు మానసిక బలం ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సిజె బెనహార్, అవేజ్, గంజి ఆంజనేయులు, రమేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, తిరుమల వెంకటేష్, చర్ల శ్రీనివాసులు, జగపతి రావు, నాగభూషణం, బాలకిష్టయ్య, బాలయ్య, అహ్మద్, పాల్గొన్నారు.

# సురవరం ప్రతాపరెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలి
### - సీనియర్ జర్నలిస్టులు కొండన్న యాదవ్. బోలెమోని రమేష్
### - సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ మొదటి శాసనసభ్యులు గోల్కొండ పత్రిక వ్యవస్థాపకులు సురవరం ప్రతాపరెడ్డి ఆశయ సాధనకు జర్నలిస్టులు కృషి చేయాలని వనపర్తి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారు సమస్యల పరిష్కారానికి అందరూ ప్రతి జర్నలిస్ట్ కలిసి రావాలని సీనియర్ జర్నలిస్టులు బి కొండన్న యాదవ్ బోలేమోనీ రమేష్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల గొంతుకై నినదించిన తెలంగాణ సాహితీ సౌరభం సురవరం ప్రతాపరెడ్డి అని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతి వేడుకలను సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి బహుబాషా కోవిదుడని, నిజాం నిరంకుశ పాలనపై అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర సమర యోధుడిగా, కవిగా, రచయితగా తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాక్షి దినపత్రిక జిల్లా ఇన్చార్జ్ బొలెమోని రమేష్, సూర్య పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొండన్న యాదవ్, విజయ క్రాంతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పికిలి రాము, స్వేచ్ఛ పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ యాదిరెడ్డి, తెలుగు ప్రభ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ ఖలీల్, జిల్లా రిపోర్టర్లు గంధం దినేష్, కుమార్, శేఖర్ యాదవ్, పురుషోత్తం, గోపాలకృష్ణ, %ూ=% న్యూస్ తరుణ్, ఫోటోగ్రాఫర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాపరెడ్డి స్ఫూర్తి పథంలో పాత్రికేయులు ముందుకు సాగాలి

### - సురవరం ప్రతాపరెడ్డి జయంతి కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారి వెల్లడి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** నేటి తరం పాత్రికేయులకు సురావరం ప్రతాపరెడ్డి జీవితం ఆదర్శవంతంగా నిలుస్తుందని మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారి అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి సురవరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరమైన ఆయన మాట్లాడుతూ గోల్కొండ, సుజాత తదితర పత్రికలతో సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. తెలంగాణలో పండితులే లేరని ఆంధ్ర ప్రాంతం వారు అవహేళన చేస్తే, తెలంగాణకు చెందిన 150 మంది కవులతో వనపర్తిలో కవి సమ్మేళనం నిర్వహించి తెలంగాణ సాహితీ కీర్తిని సురవరం ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జర్నలిస్టుగా కూడా రాజీలేని పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో నాడు దివంగత జర్నలిస్టులు రఘురామయ్య గౌడ్, హనుమంత్ రెడ్డి తదితర సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్మించిన ప్రెస్ క్లబ్ కు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ ప్రతిక్షణం పాటుపడతామన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన మరుక్షణం నుండే ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో త్రాగునీటి బోరును వేయించినట్లు తెలిపారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కోసం జిల్లా విద్యాశాఖ అధికారితో కూడా చర్చించినట్లు తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల హెల్త్ కార్డుల కోసం ప్రత్యేక కార్యాచరణలను రూపొందించబోతున్నట్లు తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి జర్నలిస్టు పునరంకితం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ నరేంద్ర గౌడ్ జాయింట్ సెక్రెటరీ మణి ప్రసాద్ ఉపాధ్యక్షులు అంజిలయ్య, వెంకటేష్, ఈసీ మెంబర్ రవికుమార్, సీనియర్ పాత్రికేయులు బసవరాజు, మధుసూదన్ రావు, జయకర్ గౌడ్, గోకులం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లకు డాక్టరేట్ ఓ వరం : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కాకర్ల భీమయ్యకు డాక్టర్ రావడం ఒక వరం అని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ముదిరాజ్ అభినందన సన్మాన కార్యక్రమ మహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా కాకర్ల భీమయ్యను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ బార్డర్ కర్ణాటక రాష్ట్ర సమీపాన ఉన్న నారాయణపేటలోని సామాన్య వ్యక్తికి డాక్టర్ రావడం నిజంగా నారాయణపేటకు అదృష్టమని ఆమె అన్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉచిత తాగునీటి సౌకర్యం ఇలాంటి తదితర కార్యక్రమాలు చేపడుతున్నందుకు డాక్టరేట్ అవార్డు అందించారని గుర్తు చేశారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయనకు డాక్టర్ రావడం గొప్ప వరమని ఆమె కొనియాడారు. ఇలాంటి అవార్డులు మరెన్నో ఆయనకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీల్లో గుండుమాల్ విద్యార్థులు



**గుండుమాల్ మేజర్ న్యూస్:** నారాయణ పేటజిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీలలో గుండుమాల్ కు చెందిన విద్యార్థులకు 18 పథకాలు వచ్చినట్టు విద్యార్థుల కోచ్ రవీందర్ రెడ్డి తెలిపారు మొత్తం 18 పథాకాలలో 4 బంగారు పథకాలు కాగా 7 సిల్వర్ 7 బ్రాంజ్ మెడల్స్ సాదించినట్టు వారు తెలిపారు మొత్తం 18 మంది విద్యార్థులలో ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాదించినట్టు వారు తెలిపారు అండర్ 8 విభాగంలో అజయ్ సింగ్ అండర్ 10 విబాగంలో ప్రశాంతి మరియు అండర్ 12 విభాగంలో బానుప్రసాద్ రాష్ట్ర స్థాయి పోటీలలో వచ్చే జూన్ నెలలో పాల్గొంటారని తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

### - వ్యవసాయ శాఖ అధికారి పి నర్మద



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని వ్యవసాయ అధికారి పి నర్మద ఎస్సై నరేష్ అన్నారు. బుధవారం తెలకపల్లి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను పి నర్మద ఎస్ఐ నరేష్ తో కలిసి వ్యవసాయ శాఖ అధికారి పి నర్మదఫర్టిలైజర్ దుకాణాల్లో పత్తి విత్తనాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఎంఆర్పీ ధరలకు విత్తనాలు ఇవ్వాలని వారు సూచించారు. అదేవిధంగా ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి పి నర్మద ఎస్సై నరేష్, అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతుల సంతకాలు బిల్లుపై తీసుకుని కచ్చితంగా రసీదు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్లు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆక్సినియం మోకాళ్ళ కీళ్ల మార్పిడి విజయవంతం



**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** జిల్లా కేంద్రం లోని పీస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మంగళవారం నాడు మోకాళ్ళ కీళ్ల మార్పిడి విజయవంతంగా నిర్వహించడం జరిగినది .వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా పరిగికి చెందిన 55 సంవత్సరాల వయస్సు గల మహిళా నారాయణపేట లోని పీస్ సునంద మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ప్రసాద్ శెట్టి ని సంప్రదించగా మోకాళ్ళ కీళ్ల మార్పిడి చెయ్యాలి అని సూచించడం జరిగినది. ఆపరేషన్ లో ఇంపోర్టెడ్ ఆక్సినియం అనే ఇంప్లాంట్ వాడటం జరిగినది అని,దీని మన్నిక దాదాపు 30 సంవత్సరాలు ఉంటుంది అని,రెగ్యులర్ గా వేసే ఇంప్లాంట్స్ కేవలం 15 సంవత్సరాలు మాత్రమే వస్తాయి అని డా ప్రసాద్ శెట్టి తెలిపారు. ఈ యొక్క ఆపరేషన్లో డా.దీపికా శెట్టి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగినది. కేవలం మహానగరాలకే పరిమితం అయిన ఇలాంటి గొప్ప ఆపరేషన్లు మన నారాయణపేట జిల్లా ప్రజలకి అందుబాటులో తీసుకురావడం జిల్లా ప్రజల అదృష్టం అని పలువురు పేర్కొన్నారు.

# 18 నెలల్లో కళ్యాణ లక్ష్మి కింద 21కోట్ల 22 లక్షలు చెల్లింపు

### - రికార్డు స్థాయిలో 2122 మంది పెళ్లికి ఆర్థిక సాయం వర్తింపు

### - సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1872 మందికి 8 కోట్ల 56 లక్షలు అందజేత

### - కేవలం 18 నెలల్లోనే గతంలో ఎన్నడూ లేనంతగా అందించామన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ మక్తల్ :** నియోజవర్గ ప్రజలు తనను స్థానికుడని, తమవాడని, తమ కష్టాలు తెలిసినవాడని సమస్యలు తీరుస్తాడని నమ్మకంతోనే ఎమ్మెల్యేగా గెలిపించారని.. అందరి ఆశలను వమ్ము చేయకుండా... 18 నెలల కాలంలో శక్తికి మించిన అభివృద్ధి పనులు చేపట్టానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. 18 నెలల కాలంలో గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో మఖ్తల్ నియోజవర్గ పరిధిలో ఏడు మండలాలు మూడు మున్సిపాలిటీలలో ఏకంగా 2122 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ కింద 21 కోట్ల 22 లక్షల రూపాయలను చెల్లించామని అన్నారు. కేవలం మక్తల్ మండల పరిధిలో 700 మందికి గాను 7 కోట్ల రూపాయలను కళ్యాణలక్ష్మీ కింద ఆర్థిక సాయం పొందారని తెలిపారు. ఇక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కేవలం 18 నెలల్లోనే వీలైనంత ఎక్కువ అప్లికేషన్లను పాస్ చేయించి, అనారోగ్యం పాలైన వారికి దాదాపుగా 1872 మందికి 8 కోట్ల 56 లక్షల రూపాయలను చెల్లించినట్లు తెలిపారు. కేవలం సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మక్తల్ నియోజవర్గానికి కళ్యాణ లక్ష్మి కింద 21 కోట్లు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద 8.56 కోట్లకు పైగా మొత్తం రెండూ కలిపి దాదాపు 30 కోట్ల వరకు చెల్లింపులు చేశామని, ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. దీంతోపాటు నియోజకవర్గ పరిధిలో దాదాపు 2000 పైగా ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తున్నామని, లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని, అనుక్షణం నియోజకవర్గ ప్రజల కోసం శ్రమిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, మండలాధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ, నాయకులు కోళ్ల వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, పారేవుల విష్ణు, ఫయాజ్, శాలం ,రంజిత్ రెడ్డి, నాయకులు పల్లంపల్లి లక్ష్మణ్, నూరుద్దీన్, శంషుద్దీన్, కట్ట వెంకటేష్, మందుల నరేందర్, వాకిటి హనుమంతు, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్, బోయ నరసింహ, భాస్కర్, మల్లెపల్లి రవీందర్, బ్యాగరి సురేష్, చిట్యాల అశోక్, లక్ష్మీనారాయణ, గడ్డం రమేష్, ఇతర కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అహల్య భాయి 300 జయంతి ఉత్సవాల్లో భాగంగ వేద పండితులకు, బ్రాహ్మణులకు సన్మానం

### - దేశం కోసం సనాతన ధర్మం కోసం పోరాడిన వీర వనిత లోకమాత అహల్య భాయి హెూల్కర్

### - ధ్వంసమైన పుణ్యక్షేత్రాలను ఆలయాలను పునర్దించి ధర్మస్థాపన చేశారు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని 19వ వార్డు కేఎల్ఐ క్యాంప్ ఎదురుగా ఉన్న శివ రామాంజనేయ ఆలయంలో శ్లోకమాత, రాజమత అహల్య బాయి హెూల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సందర్భంగా బ్రాహ్మణులకు, వేద పండితులకు సన్మానించి జీవిత చరిత్ర పుస్తకాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఆమె గొప్ప శివ భక్తురాలు ఇతిహాసము, సంస్కరణలు, సనాతన ధర్మ పరి రక్షణ కోసం పని చేసిన అహల్య భాయి మొఘలుల కాలంలో ధ్వంసమైన ఆలయాలు కాశీ, మధుర,అయోధ్య, పూరి జగన్నాథ్, కేదార్నాథ్, త్రయంబకేస్వర్ ,ఉజ్జయిని ,రామేశ్వరం, హరిద్వార్ పుణ్యక్షేత్రాలను ఆలయాలను పునర్దించి ధర్మస్థాపన చేశారు. సనాతన ధర్మం కోసం హిందూ ధర్మం కృషిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోగ్రాం కన్వీనర్ రవికుమార్ ఎక్బోటే, కో-కన్వినర్స్ అక్కల రమాదేవి ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,బిజెపి నాయకులు శ్యాం రావ్,అనిల్ ,నరసింహ శెట్టి, మోహన్ , మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై జిల్లా కలెక్టర్ సమీక్ష : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం, తిమ్మాజీపేట మండలం మరికల్ గ్రామంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ నైరుతీ రుతుపవనాల రాక నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో వేగం పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియ పక్కాగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆయన సూచించారు. చివరి దశలో ఉన్న ఈ సమయంలో, ధాన్యం సేకరణ, రవాణా, నిర్వహణలో అత్యంత కీలకంగా వ్యవహరించాలని, కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసి, వరి ధాన్యాన్ని మిల్లుకు తరలించేందుకు వెంటనే లారీలను పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. రానున్న ఒకటి రెండు రోజుల్లో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో, జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షానికి ముందు జాగ్రత్తగా టార్పాలిన్స్ సరిపడా స్టాక్లో ఉండేలా చూడాలని, అలాగే వర్షం సమయంలో ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి, 48 గంటల్లోనే వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇక చివరి దశలో ఉన్న ధాన్యం సేకరణ, రవాణా, నిర్వహణ ప్రక్రియలపై క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే, శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. కలెక్టర్ వెంట తాహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు

## రైతులందరూ ఈనెల 31న గద్వాల్కు తరలిరండి : నెట్టెంపాడు గోవింద్



**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి రైతులను సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్లు అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారని, ఈ విషయంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి నివేదిక అందజేయడానికి జిల్లాలో ఉన్న రైతులందరూ ఈ నెల 31న పెద్ద ఎత్తున గద్వాలకు తరలిరావాలని మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్ పత్తి సాగు చేస్తున్న రైతులను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ, అన్యాయంగా నట్టేట ముంచుతున్నారని వారి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్యాకెట్ పై రేట్లు పెంచాల్సిన కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రేట్లు పెంచకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని అలాగే పాస్ అయిన విత్తనాలను ఫెయిల్ అయినట్లు నిర్ధారణ చేసి అనేక రకాలుగా రైతులను అప్పులపాలు చేసి కొత్త నాటకానికి తెరలేపుతున్నారని తెలిపారు. మొదటినుంచి సీడ్ పత్తి రైతుల తరఫున నడిగడ్డ హక్కుల పోరాట సమితి పోరాటం చేస్తుందని, ఆర్గనైజర్ల దోపిడీ అడ్డుకట్ట వేయడానికి రైతులను మమేకం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి కంపెనీలు మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై, సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై నివేదిక అందజేయడానికి ఈ నెల 31న జిల్లాలో ఉన్న రైతులు తప్పకుండా గద్వాలకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జమ్మన్న, ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు, మల్దకల్, ఆంజనేయులు, మండల కార్యదర్శి రాము, నాయకులు వీరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తప్పవు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలకేంద్రంలో మండల సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం అన్ని వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్ల వద్ద తనిఖీలు నిర్వహించింది. పోలీస్ శాఖకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ (ప్రొబేషన్) గోపాలకృష్ణ మరియు వ్యవసాయ శాఖకు చెందిన మండల వ్యవసాయ అధికారి గాయత్రి కలిసి ఈ తనిఖీలు చేపట్టారు అధికారులు మాట్లాడుతూ విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల లైసెన్స్‌లు మరియు వాటి గడువు తేదీలను పరిశీలించారు. గడువు మించిన ఉత్పత్తులు ఎక్కడైనా ఉన్నాయా అనే విషయాన్ని కూడా చెక్ చేశారు. ఉత్పత్తుల నాణ్యతపై కఠినమైన సూచనలు జారీ చేశారు. తనిఖీల్లో ఇచ్చిన ముఖ్య సూచనలు: ఇన్‌పుట్ల అమ్మకాలపై తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలి. స్టాక్ బోర్డు ప్రదర్శించాలి. నకిలీ విత్తనాల అమ్మకాన్ని కఠినంగా నివారించాలి. గడువు మించిన ఉత్పత్తులు అమ్మకానికి ఉంచకూడదు, వెంటనే తొలగించాలని కోరారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులకు నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి. సురేష్ హెచ్చరించారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీలోని స్వస్తిక్ ట్రేడర్స్, శ్రీనివాస్ ట్రేడర్స్ విత్తనాల షాపులను మండల వ్యవసాయ అధికారి అరవింద్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా విత్తనాల షాపులలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. మండల పరిధిలోని ఫర్టిలైజర్స్ షాపులలో డీలర్స్ అందరూ నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి
### - వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్



**చారకొండ మేజర్‌న్యూస్:** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని వ్యవసాయ అధికారి తనుజరాజ్, ఎస్ఐ శంషోద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఎస్ఐ శ%శీ%షోద్దీన్‌తో కలిసి వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్ ఫర్టిలైజర్ దుకాణాల్లో పత్తి విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైనవిత్తనాలు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఎంఆర్పీ ధరలకు విత్తనాలు ఇవ్వాలని వారు సూచించారు. అదేవిధంగా ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి తనుజరాజ్, ఎస్ఐ శ%శీ%షోద్దీన్ లు అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతుల సంతకాలు బిల్లుపై తీసుకుని కచ్చితంగా రసీదు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్లు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు
### -ఫర్టిలైజర్స్ దుకాణాల్లో వ్యవసాయ మరియు పోలీస్ అధికారుల తనిఖీలు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని విత్తనాలు మరియు ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు మరియు పోలీస్ అధికారులు తనిఖీ నిర్వహించారు. వానాకాలం మొదలవుతున్నందున రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ఉద్దేశంతో విత్తనాలు,ఎరువులు మరియు పురుగు మందులు దుకాణాల్లో వ్యవసాయ మరియు పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా దుకాణాలలో విత్తనాల లైసెన్సులు,రిజిస్టర్లు మరియు విత్తనాల నిల్వలు,వాటి రసీదులు వ్యవసాయ అధికారి మురళీధర్ , ఎస్సై జగన్ మోహన్ , ఎంపిడిఓ రమణారావు తనిఖీ చేశారు.నకిలీ విత్తనాలు,ఎరువులు, మరియు పురుగు మందులు అమ్మితే క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

### - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి
### - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్




**లింగాల, మేజర్ న్యూస్:** పేదల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్ అన్నారు. ఈనెల 31న అచ్చంపేట ఎన్జీవో భవనంలో అచ్చంపేట, లింగాల,అమ్రాబాద్, పదర, బల్మూర్, ఉప్పునుంతల మండలాల 18వ సిపిఐ మహాసభల సన్నాహక సమావేశం బుధవారం అంబటిపల్లి గ్రామంలో నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికోట్టాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నదని అన్నారు.నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసంలో బ్యాంకు అధికారులు సిబిల్ స్కోర్ అడగడం చాలా దారుణమని అన్నారు.రాజకీయా లకు అతీతంగా సిబిల్ స్కోర్ సంబంధం లేకుండా తెలంగాణ యువతకు బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు.రైతులకు రైతుబంధు డబ్బులు సకాలంలో వేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ తక్షణమే చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా పింఛన్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అచ్చంపేట18వ సిపిఐ మహాసభలో అత్యాధికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి సిపిఐ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ పార్వతమ్మ,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి, సాయిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గోరేటి నరేష్, ఏఐవైఎఫ్ శివకుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు,

# తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక ఎన్టీఆర్

### - నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీపురం చౌరస్తాలో నందమూరి తారక రామారావు గారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిన అనంతరం అయన మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. ‘సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా %ా% ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు%ా% చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకు తన నటనతో రాజకీయ నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి అన్ని రంగాలలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు బలహీన వర్గాలకు ప్రజలకు అధికారాన్ని కృషి చేసిన మహనీయుడని అన్నారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కిందని అన్నారు. తెలుగువారి గుండెల్లో వారి స్థానం పదిలమని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మండల అధ్యక్షులు రాము శ్రీరాము సుబ్బారెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే 30న కలెక్టరేట్ ముట్టడి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో ఉపాధి హామీ పనిచేసే కూలీల హక్కుల కొరకు, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం జరిగే కలెక్టరేట్ ధర్నా ముట్టడిలో పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి,కొత్త జాబ్ కార్డులు, పని దగ్గర త్రాగునీరు, నీడకు టెంటు, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు మరియు సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్టా ప్రకారం ఇవ్వాలి. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలి. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. పర్మినెంట్ చేసి, జీతాలు పెంచాలి. వాచ రులు, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలి . సంవత్సరం మొత్తం పనులు కల్పించాలి. కొత్త గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఎఫ్ఎగా ప్రమోషన్ ఇవ్వాలి. ప్రమాదాలు జరుగుతే ఉచిత వైద్యంతో పాటు ఎక్స్రేషియా కనీసం 10 లక్షలు చెల్లించాలి. పని ఇవ్వకుంటే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలి. పని దినాలు 200 రోజులకు రోజు కూలి 600 రూపాయలు కు పెంచాలి అని ఈ డిమాండ్లతో ధర్నా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు లక్ష్మమ్మ, కృష్ణయ్య, వెంకటయ్య, రాములమ్మ, కిష్టమ్మ, చిట్టెమ్మ, ఎల్లమ్మ, లింగమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మండలంలో ఎన్నారైలు పర్యటన

### - విద్య వైద్య వ్యవసాయ రంగాల అభివృద్ధిపై ఏ విధమైన అభివృద్ధి





**ధరూర్ మేజర్ న్యూస్ :** గట్టు మండల పరిధిలోని చాగదోన గ్రామాన్ని సందర్శించి జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాలనుసందర్శించి అక్కడే జరుగుతున్న రెమీడియట్ క్లాస్ లను మరియు గత సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న ప్రస్తుతం చదవబోతున్న విద్యార్థులతో కలిసి మాట్లాడి అదేవిధంగా ఎం.వి ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు ఇక్కడ విద్య అవకాశాల గురించి చర్చించడం జరిగింది. తదానంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పశు వైద్య శిబిరాన్నికే రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.పశువులకు వచ్చు లంపి స్కిన్ గాలికుంటు వ్యాధుల గురించి గర్భధారణ గురించి అక్కడున్న వైద్య అధికారులతో మాట్లాడడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి మాత శిశు గణాల అభివృద్ధి గురించి మరియు శిశువులకు వేస్తున్న వ్యాక్సినేషన్ గురించి అక్కడున్న వైద్య సిబ్బందితో చర్చించడం జరిగింది. గ్రామపంచాయతీ దగ్గర పంపిణీ జరుగుతున్నటువంటి ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వయోవృద్ధులు దివ్యాంగులతో మాట్లాడడం జరిగింది తదనంతరం భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహిస్తున్నటువంటి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ అయినటువంటి కుట్టు మిషన్ల నేర్పడం మరియు ఏంబ్రైడింగ్ వర్క్స్ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేయడం జరిగింది.పదవ తరగతి ఫలితాల్లో 574 మార్కులు సాధించిన విద్యార్థి చరణ్ సన్మానించారు. ఇంతవరకు గ్రామంలో జరిగినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులైనటువంటి మండలం మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ శంకరన్నతో కలసి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ ఎం జావేద్ పశువైద్య అధికారి శంకరయ్య నవీన్ కుమార్ పృథ్వి పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు మాజీ ఉపసర్పంచ్ జె వీరేష్, జె పరమేష్,తిరుమల గౌడ్,గురన్న,జయరాం గౌడ్ ,ఎన్ వి ఫౌండేషన్ వీరేష్ సాగర్, తిమ్మప్ప, భవిష్యభారత్ వాలంటరీస్ పార్వతి ప్రవీణ్,ప్రీతం, హరికృష్ణ, గంగాధర్,విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కేతావత్ చందు నాయక్ నియామకం.



**అచ్చంపేట మేజర్ న్యూస్:** జిల్లా ఎస్సీ, ఎస్టీ విభాగంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా చందు నాయక్ ను నాగర్కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నియమిస్తూ నియామక పత్రాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేతావత్ చందు నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమించి నాకు ఈ అవకాశం కల్పించిన పి.ఏ.సి సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అచ్చంపేట మండలంలో శక్తి కేంద్ర ప్రముక్ ప్రభారీల నియామకం.



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట మండలంలోని శక్తికేంద్ర ప్రముఖ్, ప్రభారీల నియామకాల సంస్థాగత సమీక్ష బిజెపి మండల అధ్యక్షులు కాట్రావత్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు మోక్తల రేణయ్య మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు , బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు అనిల్ పాల్గొన్నారు, మండలంలో 10 శక్తి కేంద్రలకు ప్రముఖ్ మరియు ప్రభరీలను నియమించడం నియమించడం జరిగిందని తెలిపారు.

## నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవు : కురుమయ్య



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం,నాచహల్లి మరియు చందాపూర్ గ్రామాలలో వ్యవసాయ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలను అరికట్టుటలో భాగంగా విత్తనాలు,ఎరువులు మరియు పురుగు మందులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు ఇట్టి తనిఖీలలో విత్తనాల లైసెన్సులు,రిజిస్టర్లు మరియు విత్తనాల నిల్వలు,వాటి రసీదులు వ్యవసాయ అధికారి కురుమయ్య , రూరల్ %ు×% బాలయ్య తనిఖీ చేశారు.నకిలీ విత్తనాలు,ఎరువులు, మరియు పురుగు మందులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పించాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలెక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చాలని బిసి జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపీటీసీ జడ్పటీసీ మున్సిపల్ కార్పొరేషన్ లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలి ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మైసమ్మ ఉత్సవాలకు రూ 10.000 విరాళం ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు జి. భాస్కర్ రెడ్డి అందజేత



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో దమగ్నాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి ఉత్సవాలకు దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సోదరుడు జి. భాస్కర్ రెడ్డి రూ. 10.000 వేల రూపాయలు విరాళము ను గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు అందజేశారు వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## బి. ఫార్మా,బి. ఎడ్ ఫలితాల విడుదల



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పరిధిలో మార్చి మాసంలో జరిగిన బి ఫార్మా మొదటి మరియు బి. ఎడ్ మూడవ సెమిస్టర్ల పరీక్షల ఫలితాలను పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ విడుదల చేశారు. బి ఫార్మా మొదటి సెమిస్టర్ లో 51.52% %ు% బి. ఎడ్ మూడవ సెమిస్టర్ లో 80.83% ఉత్తీర్ణత సాధించారని, ఫలితాలను అధికారిక వెబ్సైట్లో చూసుకోవచ్చునని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ గారు ఒక ప్రకటనలు తెలిపారు.కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా కె ప్రవీణ ,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా శాంతి ప్రియ ,ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డా బైరి సురేష్ పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డి, కుర్మన్న



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చివరి బుధవారాన్ని పురస్కరించుకొని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ప్రాంత ధర్మ జాగరణ్ విభాగ్ ప్రతినిధి కుర్మన్న, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి పాదచారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తూ ప్రజల దాహార్తిని తీర్చుతున్నారని కాకర్ల భీమయ్య సేవలను వారు కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నాగురావు, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ గౌడ్ ను వైద్యానికి ఆర్థిక సాయం పరామర్శించిన రాజ్ కుమార్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలం లో రాంపూర్ గ్రామానికి చెందిన రవీందర్ గౌడ్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిఫౌండేషన్ సభ్యులతో గ్రామస్థులతో కలిసి బుధవారం పరామర్శిచారు. రవీందర్ గౌడ్ వైద్యం చేయడానికి ఖర్చులు భరించి ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. రవీందర్ గౌడ్ కు భార్య గీత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రవీందర్ గౌడ్ ను పరామర్శించిన వారిలో గ్రామస్థులు పారుపల్లి శివ గౌడ్, భరత్ గౌడ్, చెన్నయ్య, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నె గోపాల్, రాఘవేందర్ గౌడ్, శివరాజ్, నర్సింహనాయుడు, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి 20 వరకు గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రెవిన్యూ అవగాహన సదస్సులను మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వచ్చేనెల(జూన్ 3వ,తేదీ నుండి 20వ,తేదీ వరకు)మండల తహసిల్దార్ శ్రీనివాస్,మండల డిటీ సువర్ణల అధ్యక్షతన జరగనున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో ఈ అవగాహన సదస్సులను గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తామని,ఈ సదస్సుల ద్వారా భూభారతి చట్టం పనితీరుపై రైతులకు,ప్రజలకు సంపూర్ణమైన అవగాహన కల్పిస్తామని,ఆయా గ్రామాల రైతులు,ప్రజలు నాయకులు పాల్గొని భూభారతి రెవిన్యూ అవగాహన సదస్సులను విజయవంతం చేయవలసిందిగా ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బీజేపీ నాయకుడు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో హరిజన్ పల్లె సవరన్న మంగళవారం మృతి చెందడంతో బుధవారం బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ పల్లె సవరన్న మృతికి సంతాపం తెలిపి స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సాయం పంపించారు. నివాళి అర్పించిన వారిలో కాటవరం శంకర్, ఆర్టీసీ మన్యం, మాదిగ వెంకటయ్య, మాదిగ మాసన్న తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి బంగారు కమ్మల వితరణ



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం లక్ష్మీదేవి అమ్మవారికి మల్దకల్ గ్రామానికి చెందిన నరహరి శ్రీనివాసులు శెట్టి దంపతులు రెండు గ్రాముల బంగారు కమ్మలను ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులకు అందజేశారు. అనంతరం వాటిని పూజలు నిర్వహించి అలంకరింపజేశారు. ఈ సందర్భంగా దాతకు స్వామి వారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకం అందజేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన




**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో బుధవారం సైబర్ నేరగాళ్ల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజలు సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మీ సెల్ ఫోన్ లకు లింకుల మెసేజ్ పంపిస్తే ఆ మెసేజ్ ఓపెన్ చేయరాదని సూచించారు. రైతులకు అకౌంట్లో డబ్బులు పడ్డాయని ఫోన్లో మాట్లాడి ఓటిపి చెప్పండి అని అడిగితే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్, శ్రీనివాసులు, పోలీసులు బాలరాజు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్ సావర్కర్ కు నివాళులు అర్పించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దేశంలో ఉన్న ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి జాతీయవాదాన్ని చాటిచెప్పిన మహా నాయకుడు వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ అని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. వీర్ సావర్కర్ 142వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ విగ్రహానికి ఆర్ఎస్ఎస్ ప్రాంత ధర్మ జాగరణ్ విభాగ్ ప్రతినిధి కుర్మన్న, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర్ సావర్కర్ దేశానికి చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల బాటలో ప్రతిఒక్కరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నాగురావు, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి జనగర్జన సభకు బయలుదేరిన కొన్నూరు బహుజనులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా లో జరిగే బిసి జనగర్జన భారీ బహిరంగ సభకు కొన్నూరు, ద్వారకానగర్, కొన్నూరు తండా నుండి 400మంది తో .బిసి నినాదాలు చేస్తూ బయలుదేరారు. ఈ కార్యక్రమం లో బిసి పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా, మహేష్ యాదవ్, కుర్మన్న,దొరబాబు, మొగిలన్న,పెంటన్న సి. మహేష్,శాలిమియా, బాల్మీయా, ఆశన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
29 మే 2025

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఇటు రాజకీయరంగంలో అటు సినీ రంగంలో సాటిలేని మహెూన్నత నాయకుడు ఎన్టీఆర్ అని రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి హయం లో బడుగు బలహీన వర్గాలకు చేయూతతో పాటు కుడు గూడు గుడ్డ నందించి తెలుగోడి ఘన కీర్తిని నలు దశల చాటిన మహానీయుడని ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శం గాతీసుకొవాలని టిడిపి సీనియర్ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలో ఓంప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా శక్తి పీఠంలో పేదలకు మిఠాయి లతో పాటు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు ఈ కార్యక్రమంలో రాఘవ మహేందర్ పెంటయ్య భీమన్న యాబన్న చౌదరి వద్ది నారాయణ కిష్టప్ప రమేష్ భోజప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీ రామా రావు జయంతి వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కందెన్ పల్లి గ్రామానికి చెందిన,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజక వర్గం హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ మాట్లాడుతూ కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు 2 వ రోజు బుధవారం తెలంగాణ కౌంటర్ దగ్గర పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది అని,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి (కీ:శే నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అన్నారు.విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం 9 నేలల్లో అధికారం చేపట్టి 2 కీలోబీయ్యం,అలాగే పటేల్ ,పట్వారీ వ్యవస్థ ను రద్దు చేసి తెలంగాణ కు రెండవ సారి స్వాతంత్ర్యం ఇచ్చిన మహయుగపురుషుడు అన్న ఎన్టిఆర్ అని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ ,తెలుగు వారి కీర్తి ప్రతిష్టలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు .ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చి బడుగు బలహీన వర్గాల ను చట్టసభల్లో నిలిపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గం హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ ,మొగులప్ప, నర్సప్ప ,విరన్నగౌడ్ రాష్ట్ర నాయకుడు రాజు నాయక్ గడ్డి ,పద్మావతి తదితరులుపాల్గొన్నారు.

## సాహస వీరుడు సావర్కర్ : ఎంపి డి కే.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వతంత్ర సమర యోధుడు వీరసావర్కర్ సాహస వీరుడనీ పాలమూరు ఎంపి డి కే అరుణ పేర్కొన్నారు.బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వీర సావర్కర్ విగ్రహానికి ఎంపి,బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపి.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ మాట్లాడుతు స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని సావర్కర్ గడగడ లాడించారని ఆయన ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని అన్నారు.అంతేకాకుండా హిందూ సమాజం ఐక్యత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయులనీ అన్నారు.సావర్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,సిద్ధి వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య,బలరాం రెడ్డి,కర్ని స్వామి,జయనంద్ రెడ్డి,సుంకు ఉమేష్, పోషల్ వినోద్,మండల నాయకులు సాయిబన్న, జలాల్ పూర్ నారాయణరెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టి జే ఎఫ్ రజతోత్సవ గోడ పత్రిక ఆవిష్కరించిన ఎంపి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేటలో బుధవారం లో టి జే ఎఫ్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను పాలమూరు ఎంపి. డికె.అరుణ,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ,మార్కెట్ ఛైర్మెన్ శివారెడ్డి,సామాజిక కార్యకర్త రాజ్ కుమార్ రెడ్డి,మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, ఆర్టీవో జిల్లా మెంబర్ రాజేష్ ఆ ఇష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్లూ జే ఎచ్ 143 జిల్లా అధ్యక్షుడు కాలల్ ఆనంద్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం గడ్డ ద్వీప గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



సేకరించిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరగేలా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గద్వాల మండల కేంద్రంలోని గుర్రం గడ్డ ద్వీప గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, మిగిలి ఉన్న ధాన్యం 17 శాతం తేమ రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకు ఎప్పటికప్పుడు వేగవంతంగా మిల్లులకు తరలించాలని సూచించారు. వరి ధాన్యానికి త్వరితంగా చెల్లింపుల కోసం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం సేకరణ గతంతో పోల్చితే ఈ సంవత్సరం అధికంగా సేకరించడం జరిగిందని, ఇప్పటి వరకు 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 100 కోట్ల రూపాయలను 10వేల 500 మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి చేసి, కొనుగోలు చేసిన 48 గంటలలోపు సంబంధిత రైతుల ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా 10 శాతం ధాన్యాన్ని మూడు రోజులలో తూకం చేసి వాహనాల ద్వారా మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. గత రబి సీజన్ లో 3 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఎన్నడు లేని విధంగా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గతం కంటే 3 వేల శాతం వరి ధాన్యం అధికంగా సేకరించినట్లు వివరించారు. వర్షాలు కురుస్తున్నప్పటికిని రైతులకు ఇబ్బంది కలగకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ పట్ల అధికారుల కృషిని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, ఏపీ డి నరసింహులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నల్లమలలో 2 రోజులపాటు పాత్రికేయులకు శిక్షణ తరగతులు

**- ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**- హాజరవుతున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి - తెలంగాణ మీడియా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు**

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం నల్లమల ప్రాంతంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో అటవీ శాఖ వనమాలిక వద్ద తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సహకారం, జిల్లా అటవీ శాఖ వారి సౌజన్యంతో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలంగాణ మీడియా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథి రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సభాధ్యక్షులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, విశిష్ట అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతారని తెలిపారు మొదటిరోజు గురువారం 29న ఉదయం 10 గంటలకు ప్రారంభ సమావేశం నిర్వహించి శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 1:10 గంటల వరకు తెలంగాణ జర్నలిస్టుల గతం, వర్తమానం భవిష్యత్తు- మీడియా ధోరణి అనే అంశంపై ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్, మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు భోజన విరామం, మధ్యాహ్నం 2 గంటల నుండి 3:10 గంటల వరకు భాష- తప్పొప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్ శ్రీనివాసరావు, మధ్యాహ్నం 3:10 నుండి 4: 20 గంటల వరకు సమాచార హక్కు చట్టం 2005, జర్నలిస్టులకు దోహదం అనే అంశంపై ఆర్టిఐ మాజీ కమిషనర్ సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి, సాయంత్రం 4: 20 గంటల నుండి 5:30 గంటల వరకు వార్తా కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశ ఎడిటర్ మార్కండేయ తరగతులు ఉంటాయన్నారు. రెండవ రోజు సెషన్ లో రెండవ రోజు శిక్షణ తరగతుల్లో భాగంగా ఈనెల 30న ఉదయం 10 గంటల నుండి 11 :10 గంటల వరకు నైతిక నియమావళి మీడియా- చట్టాలు అనే అంశంపై తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఉదయం 11 10 నుండి మధ్యాహ్నం 12 :10 గంటల వరకు ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా అనే అంశంపై ఎడిటర్ పరిశోధనాత్మక కథనాలు టైమ్స్ ఆఫ్ ఇండియా సుధాకర్ రెడ్డి, మధ్యాహ్నం 12:20 గంటల నుండి 1:10 గంటల వరకు గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియా అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ చీఫ్ ఎడిటర్ 99 టీవీ తోట భావనారాయణ, మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు భోజన విరామం, మధ్యాహ్నం 2 గంటల నుండి 3: 10 గంటల వరకు నేర వార్తలు, చేయాల్సినవి, చేయకూడనివి అనే అంశంపై ఎడిటర్ పరిశోధనాత్మక కథనాలు టైమ్స్ అఫ్ ఇండియా ఉడుముల సుధాకర్ రెడ్డి, మధ్యాహ్నం 3:10 గంటల నుండి 4: 20 గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఆర్డీఓ అధికారులతో ముఖాముఖి కార్యక్రమం సాయంత్రం నాలుగు 30 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## పేదింటి ఆడ బిడ్డలకు వరం కల్యాణలక్ష్మి : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**కృష్ణ మేజర్ న్యూస్ :** పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ఓ వరమని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు నిరుపేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వంలో ఇప్పటి వరకు మండలానికి సుమారు రూ.4 కోట్లు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంజురు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాలు చేయరాదని చట్టరీత్య నేరం అన్నారు. అమ్మాయి కి 18 , అబ్బాయి కి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి జరిపించాలన్నారు. పెళ్లిళ్ల సమయంలో పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా అన్ని వర్గాల ఆడపిల్లల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలతో ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. అంతేకాకుండా మండల ప్రజలు అనారోగరీత్యా ఆసుపత్రిలో చికిత్స చేసుకున్నావారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహయ నిధి (సీఎంఆర్ఎఫ్) కు దరఖాస్తు చేసుకున్ని ఆ నిధులు సద్వినియోగం చేసుకోవాలన్ని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 48 చెక్కులతో పాటు సీఎంఆర్ఎఫ్ 3 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఇంచార్జి తాహశీల్దార్ పుష్పలత,వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, ఎంపీఓ విజయలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి,ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి,ఏఈ మారుతి, శ్రీకాంత్,మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, ఆనంద్ గౌడ్,యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్,పల్లె సురేష్,వాకిటి నారాయణ,నల్లే నర్సప్ప,విజయప్ప గౌడ,సిద్దప్ప మాస్టర్, లక్ష్మినారాయణ, శివరాం రెడ్డి,నాగేందర్, కృష్ణమూర్తి, ఎస్సై నవీద్,ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సమస్యల పరిష్కారానికై చలో కలెక్టరేట్

**- జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మే 30న ఉపాధి హామీ పథకం సమస్యల పరిష్కారానికై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులైన నీడ కోసం టెంట్లు ,త్రాగునీరు, మెడికల్ కిట్లు సరఫరా చేయాలని పారలు , తట్టలు, గడ్డపారలు తదితర సామాగ్రిని ప్రభుత్వం సరఫరా చేయాలని పెండింగ్ బిల్లులను తక్షణమే కూలీలకు చెల్లించాలని రోజుకు 600 రూపాయలు కూలీ ఇస్తూ సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని పనిచేసే కూలీలందరికీ జాబు కారులు తక్షణమే జారీ చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రెగ్యులర్గా చెల్లించాలని సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో అదేవిధంగా నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లాలోని వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, మేట్లకు, ఉపాధి హామీ పథకం సిబ్బందికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరఫున నాగర్ కర్నూల్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ ద్వారా పిలుపునిస్తున్నాం. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, జనార్ధనా చారి బాలస్వామి తదితరు లు ఉన్నాయి.

## ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు గారి 102 వ జయంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామారెడ్డి ధన్వాడ మత్స్య కార్మిక సంఘ అధ్యక్షులు నీరేటి నరసింహనాయుడు డీసీమ్స్ డైరెక్టర్ కించె రఘువీర్ సీనియర్ నాయకులు సి కొండారెడ్డి నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరేటి రామచంద్రయ్య జట్రం రాములు గౌడ్ పటేల్ నరసింహులు సంద బాల నరసింహులు నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు అధ్యక్షులు జయప్రకాష్ ప్రధాన కార్యదర్శి పి గోపికృష్ణ కించె నరసింహ పాల్గొనడం జరిగినది.

## ఆడపిల్లలకు అండగా షి టీమ్ పోలీసులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఓ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ వద్ద ఉన్న విద్యార్థులకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని షి టీమ్ పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు అదనపు స్కిల్స్ నేర్చుకోవాలని సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని మహిళలను, విద్యార్థులను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా బాధపెట్టిన ధైర్యంగా షి టీమ్ పోలీసులకు %చీశీ%. 8712670398 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం వేధించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఒకవేల సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ జలవిహార్ లో ఈ నెల 31న శనివారం రోజు జరగనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం(టీజేఎఫ్) 25వ వసంతాల సంబురాలకు సంబంధించిన గోడ పోస్టర్ ను బుధవారం నారాయణపేటలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలను ఇప్పించేందుకు ప్రణాళికబద్దంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, టీజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు- టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ మరియు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రము, నందిత ట్రేడర్స్, %శ్రీబాజా% మరియు రామకృష్ణ ట్రేడర్స్ వద్ద టాస్క్ఫోర్స్ తనిఖీ నిర్వహించబడింది. ఈ తనిఖీ, మండలంలో నకిలీ విత్తనాల విక్రయాన్ని నిరోధించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా నిర్వహించబడింది.తనిఖీ సందర్భంగా విత్తన స్టాక్ మరియు నమోదు పుస్తకాలను జాగ్రత్తగా పరిశీలించారు. రైతులకు నకిలీ విత్తనాలను గుర్తించే విధానంపై అవగాహన కల్పించారు.నకిలీ విత్తనాలను విక్రయించే ఎవరిపైనా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయి అని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ హెచ్చరించారు. రైతులు మరియు ప్రజలు తమ ప్రాంతంలో అనుమానాస్పదంగా కనిపించే విత్తనాల విక్రయాల గురించి సమాచారం ఇవ్వగలరని కోరారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలలో ధన్వాడ క్రీడాకారునికి కాంక్ష( కంచు) పథకం





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుండి 28 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అల్ఫన్ అకాడమీ ఇండోర్ సిటీలో జరిగే 31 వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల నెట్ బాల్ పోటీలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న ధన్వాడ గ్రామానికి చెందిన కె.శివకుమార్ ప్రతిభ కనబరిచి సెకండ్ రన్నర్ కాంక్ష( కంచు) పథకం సాధించారని శిక్షకులు డా.రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ క్రీడాకారుని విజయం పట్ల ధన్వాడ గ్రామ పెద్దలు క్రీడాభిమానులు అభినందనలు హర్షం వ్యక్తం చేశారు.

## ఈనెల 30న వాహనాల వేలం.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 30న వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నేరాలలో పట్టుబడిన ద్విచక్ర, త్రిచక్ర, ఫోర్ వీలర్ వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు, ఉదయం 10 గంటల 30 నిమిషాలకు వేలం నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వ్యక్తులు నిర్ణీత రుసుము డిపాజిట్ గా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## నేడు రైతులకు ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజవర్గ పరిధిలోని రైతులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా నేడు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. కల్వకుర్తి, వెల్దండ, చారగొండ మండలంలోని రైతులకు దాదాపు 100 మంది రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. నాయకులు, రైతులు హాజరుకావాలని కోరారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలి. వ్యవసాయ అధికారిని



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని బుధవారం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కోసం మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 5వ తేదీ నుండి మండల పరిధిలోని తొమ్మిది క్లస్టర్లలోని రైతు వేదికలలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ కోసం రైతులు తమకు సంబంధించిన ఆధార్ కార్డు తో పాటు ఆధార్ లింకు ఉన్న మొబైల్ సంబంధిత ఏ ఈ ఓ ల వద్దకు తీసుకువస్తే ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేస్తారని ఆమె తెలిపారు. వచ్చే నెల ఆరవ తేదీ వరకు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడానికి గడువు ఉన్నందున రైతులందరూ ఇట్టి అవకాశాలు ఉపయోగించుకొని నమోదు చేసుకోవాలన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి



**గోపాలపేట మేజర్న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతిని మండలంలో టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాగర్కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి రాములు టిడిపి మండల అధ్యక్షుడు కొండరాజు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించ చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవుల శ్రీనివాసులు యాదవ్ కాగితాల లక్ష్మయ్య ఏర్పుల చిన్నయ్య యాదవ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు గౌస్, బాలస్వామి మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య ద్వారా కేశ్వర్ గౌడ్ వెంకటస్వామి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి జన్ మన్ యోజన ద్వారా చెంచులకు శాశ్వత గృహాలను నిర్మించాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పీవీటీజీ (పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్)గా గుర్తింపబడిన చెంచులకు ప్రధానమంత్రి జన్మన్ కార్యక్రమం ద్వారా వసతులు కల్పించాలని జిల్లాకలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లో పీఎం జన్మన్ జనజాతి ఆదివాసీ న్యాయ మహాఅభియాన్ పథకం ద్వారా చెంచులకు మంజూరైన గృహాల నిర్మాణాలపై ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చెంచు పెంటల్లో గిరిజనులకు గృహాల పనులు, ఇంకా మిగిలిన చెంచులను గుర్తించాల్సిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎనిమిది మండలాల్లోని 88 ఆదివాసీ చెంచు పెంటల్లో నివసిస్తున్న 8,772 మంది చెంచులకు ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా చెంచుల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన 890 ఇండ్లు నిర్మాణాలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈనెల 31 లోగా చెంచు పెంటల్లో మిగిలిన వారి వివరాలను గుర్తించి వెంటనే జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పేదల సొంతింటి నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన"ఇందిరమ్మ ఇల్లు పథకం"ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజను మండల పరిధిలోని గురుకుంట, ధర్పల్లి, మొరంబాయి, అమ్మాపూర్, కిషన్ గూడా, కాకరజాల్, గుబ్బడిగుచ్చతండా, పుట్టోనిపల్లి, కామారం గ్రామాలలో బుధవారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్,నవాజ్ రెడ్డి,మంగేష్ నాయక్, హౌసింగ్ ఏఈ శ్రావణి,మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,ఆయా గ్రామాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు,లబ్ధిదారులు గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని ఇంటి నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు.

## గాధిర్యాల్ లో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం ఉండి లెక్కింపు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో గత మూడు రోజులుగా జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలను రథోత్సవం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామ ప్రజా ప్రతినిధులు సమక్షంలో కంకణం కట్టుకొని ఉత్సవాల్లో పని చేసిన కార్యకర్తలను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆలయం ఉండి లెక్కించగా 5 లక్షల21 వేల నగదు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంజన చారి. హనుమయ్య టీచర్. గోపాల్ టీచర్. మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య. మాజీ విద్యా కమిటీ చైర్మన్ బాలరాజ్. మత్స్య సహకార సంఘం చైర్మన్ కేశవులు. ఎస్ మల్లయ్య. హనుమంతు గౌడ్. పూట్టి శంకరయ్య. ఎస్ చిన్న హనుమయ్య. బఠికే బాలయ్య. ఎం గోపాల్. ఎస్ బీములయ్య. హనుమయ్య.అంజిలయ్య. కటికే చందర్ జి. ఇరువెంటి అంజిలయ్య. చౌదరి శ్రీనివాసులు. కోట్ల వెంకటయ్య. మేస్త్రి హమ్మయ్య. శ్రీను. అంజి. ప్రసాద్. శ్రీను. అంజి. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ఎస్ఐ విక్రమ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా,ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తూ,సదరు వాహనాన్ని సీజ్ చేస్తామని,ఆయన అన్నారు.

## సీఎం సహాయం నిధి గొప్ప వరం : ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదా రులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సీఎం సహాయం నిధి ద్వారా 18 మంది లబ్ధిదారులకు, 4 లక్ష 43,000 వేలు రూపాయిలు మంజూరు కావడం జరిగినది. చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ జె విజయ్, జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల, నజీర్ అహ్మద్, కృష్ణయ్య సార్, మాజీ సర్పంచులు విజయభాస్కర్ రెడ్డి, వీరన్న గౌడ్, నాయకులు చంద్రశేఖర్, శ్రీరాములు, డి.వై రామన్న, వీరారెడ్డి, హనుమంతు, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయణపేట డిపోకు నూతనంగా మంజూరైన బస్సులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి బుధవారం రోజు ఆర్టీసీ డిపోలో ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమ భాగంగా రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ లావణ్య అసిస్టెంట్ మేనేజర్ అలివేలమ్మ మెకానికల్ ఇంచార్జ్ చంద్ర నాయక్ ట్రాఫిక్ సూపర్వైజర్లు ఆర్టీసీ ఉద్యోగులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ తాజా మాజీ కౌన్సిలర్లు ఎండి సలీం, మహేష్, ఆర్టీవో సభ్యులు పోస్టల్ రాజు మరియు శివన్న సైన్యం టీం కురువ మనోజ్, బండి ఆనంద్, మసీ పవన్, బసప్ప, వకీల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని 2025-26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కొరకు నూతన, రెన్యువల్ కొరకు స్కూల్ యాజమాన్యం వారి నుండి దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ అధికారి ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ యాజామాన్యం వారు తమ దరఖాస్తులను ఈ నెల 31లోగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖకార్యాలయంలోసమర్పించాలని సూచించారు.

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురుకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లిఫ్ట్ చేసి పంపించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,వరి ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం చేయకూడదని,ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,లారీల కొరత ఉన్న,రైస్ మిల్లర్లు సరిగ్గా స్పందించకపోయినా, తహసిల్దార్ దృష్టికి కానీ కలెక్టర్ దృష్టికి గాని తీసుకురావాలని సిబ్బందికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నమూనా మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం, తిమ్మాజీపేట మండలం లోని ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారిని రేణుక భర్త రాములు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కగా అమలు చేయాలని, జూన్ రెండో తేదీ నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంటిని ప్రారంభించుకునేలా పనులు పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. మిగిలి ఉన్న గృహ నిర్మాణని తాపీ మేస్త్రీలు, కార్మికులు సకాలంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకోవడానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని, ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గృహ నిర్మాణ యాప్‌లో పొందుపరి చే విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో నిర్మిస్తున్న నూతన అంగన్వాడీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ సంగప్ప, తిమ్మాజీపేట మండలం ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలి

### - కలెక్టర్ బి.యం.సంతోష్




**గద్వాల మేజర్ న్యూస్:** రైతులకు మెరుగైన విత్తనాలు అందించేందుకు అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు,సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. ఐడీఓసీ సమావేశ హాల్‌లో పత్తి విత్తన ఉత్పత్తిపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీలు,సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి పంట నష్టం లేకుండా, రైతులకు మంచి ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో,సుమారు 30,000 ఎకరాల్లో సాగు కొనసాగుతూ 35,000 నుండి 40,000 మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. అధికారులు,సీడ్ ఆర్గనైజర్లు,సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేసి, రైతులకు మంచి దిగుబడి కలగడానికీ,అందరికి లాభం చేకూరడానికీ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ ఏడాది విత్తన ఉత్పత్తి సంబంధించి కంపెనీలు తమ కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని సూచించారు.గత సంవత్సరానికి చెందిన మొత్తం విత్తన ఉత్పత్తి వివరాలతో పాటు,ఎంతమంది రైతుల విత్తనాలు జి ఓ టి పరీక్షలో ఉత్తీర్ణమయ్యిందో,ఎంత పరిమాణం విఫలమైందో వివరించిన జాబితాను సమర్పించాలని స్పష్టంగా ఆదేశించారు.సీడ్ ఉత్పత్తి చేస్తున్న రైతులకు సీడ్ కంపెనీలు సాంకేతిక సహాయం అందించాలన్నారు. ఎండ, భారీ వర్షాలు,తెగుళ్లు, వ్యాధులు వంటి కష్టకాల పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో కంపెనీలు క్రమం తప్పకుండా రైతులకు నిపుణుల సహకారంతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పత్తి విత్తనాల సాగులో బాల కార్మికులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదని,అలాంటి ఘటనలు ఎదురైతే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, టెక్నికల్ ఏడీఏ రమేష్,మండల వ్యవసాయ శాఖ అధికారులు,సీడ్ కంపెనీల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు అయిన వాటిని త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జాబితా పారదర్శకంగా ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పై చర్చిస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన ఇంటి నిర్మాణ యజమానులకు నోటీస్ లు జారీ చేసే నిర్మాణాలు తొలగించాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయినందున దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఫ్రై డే డ్రై డే, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవగాహన కొరకు గోడ పత్రికలు, కరదీపికలు ముద్రించి పంచాలని సూచించారు. తహసిల్దార్ ఎస్ .మురళి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రోజా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, వరం : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మాగనూరు మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,పథకం వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మాగనూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 34 చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాల ప్రకారము ప్రజలకు పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రహమతద్దీన్, ఆర్ ఐ శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్, ముష్టి లక్ష్మన్న, లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం, ఏదుల, కొత్తకోట రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112